**పత్రికా ప్రకటన** **తేది.26.08.2019.**

## ఎన్నికల నియమావళిని ఉల్లంగించి నగదును పంచుతున్న కేసులో నిందితునకు జరిమానా విధించిన న్యాయస్థానం

విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్‌లోని నున్న పోలీస్‌స్టేషన్‌లో **నమోదైన క్రైం.నెం.206/2019 సెక్షన్ 188, 171(హెచ్) ఐపిసి కేసులో** నిందితుడైన విజయవాడ, నున్న గ్రామానికి చెందిన దేములపల్లి సతీష్‌కుమార్(33)పై ది.26.08.2019న 6వ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టులో నేరం ఒప్పుకున్నందున నిందితునకు రూ.2,200/- జరిమానా విధిస్తూ న్యాయస్థానం తీర్పునివ్వడం జరిగింది.

ఈ కేసుకు సంబంధించి నున్న పోలీస్‌స్టేషన్ ఎస్.ఐ శ్రీ కె.నాగేశ్వరరావు గారికి రాబడిన సమాచారం మేరకు ది.09.04.2019న రాత్రి సుమారు 11.30 గంటల సమయంలో నున్న పోలీస్‌స్టేషన్ పరిధిలోని బోడపాడు, సుగాలీకాలనీలో నగదును పంచుతున్నట్లు వచ్చిన సమాచారం మేరకు ఎస్.ఐ గారు మరియు వారి సిబ్బందితో తనికీలు చేయగా పై నిందితుడు ఎన్నికల నియమావళిని ఉల్లంగిస్తూ వై.ఎస్.ఆర్ పార్టీకి చెందిన అభ్యర్థి గెలుపు నిమిత్తం ప్రజలకు నగదును పంపిణీ చేయుటకు ప్రయత్నిస్తుండగా ఎస్.ఐ గారు అతన్ని అధుపులోకి తీసుకుని సోదా చేయగా అతని వద్ద రూ.1,07,500/- నగదును స్వాధీనం చేసుకోవడం జరిగింది.

ఈ నేపథ్యంలో నున్న పోలీస్‌స్టేషన్ ఎస్.ఐ శ్రీ కె.నాగేశ్వరరావు గారు కేసు నమోదు చేయగా, దర్యాప్తులో భాగంగా నిందితుడైన విజయవాడ, నున్న గ్రామానికి చెందిన దేములపల్లి సతీష్‌కుమార్(33)ను ది.09.04.2019న అరెస్ట్ చేయడం జరిగింది.

ఈ కేసులో నిందితుడు అయిన విజయవాడ, నున్న గ్రామానికి చెందిన దేములపల్లి సతీష్‌కుమార్(33), న్యాయ స్థానంలో నేరం ఒప్పుకున్నందున 6వ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టు జడ్జి శ్రీమతి బి.పద్మగారు ది.26.08.19న నిందితునకు రూ.2,200/- జరిమానా విధిస్తూ న్యాయస్థానం తీర్పునివ్వడం జరిగింది.

---xx---